జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

గురువారం 09, ఏప్రిల్ 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :204 | పేజీలు :4 | వెల. 3/-

"రాష్ట్రంలో బీసీ కాంట్రాక్టర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న యుద్ధం ప్రకటించారు. 'రేవంత్ రెడ్డి గల్లా పట్టి అయినా 42 శాతం రిజర్వేషన్ సాధించి తీరుతా' అని శపథం చేస్తూ, బీసీల జోలికొస్తే దాడులకు కూడా వెనకాడబోమని సంచలన హెచ్చరికలు జారీ చేశారు. ఇందిరా పార్క్ వేదికగా జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ .. "తెలంగాణలో కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోయారు. ఎన్నికల వేళ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ హామీలను కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కిందని, రెడ్డి, వెలమ సామాజిక వర్గాలకే పనులను కట్టబెడుతోందని ఆరోపించారు. 'అడుక్కునేది లేదు.. గద్దర్ చెప్పినట్లు గుద్ది గుంజుకుందాం' అంటూ బీసీ కాంట్రాక్టర్లకు పోరాట పిలుపునిచ్చారు." "ఇది పాత తెలంగాణ కాదు.. ఎదురు తిరిగి తన్నే తెలంగాణ! బీసీ కాంట్రాక్టర్ల పొట్ట కొడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పది నెలల్లోనే గద్దె దించుతామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. అమరవీరుల స్థూపం వంటి పనులను కూడా ఆంధ్ర కాంట్రాక్టర్లకు కట్టబెడుతున్నారని మండిపడుతూ, బీసీలకు 42 శాతం వాటా దక్కే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు." "బీసీ కాంట్రాక్టర్ల కన్నీళ్లే ఈ ప్రభుత్వానికి గోరి కడతాయని స్పష్టం చేశారు. 'మా హిస్సా.. మా ఇజ్జత్.. మా హుకూమత్' నినాదంతో బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. చట్టాల పేరుతో కాలయాపన చేస్తూ బీసీలకు మొండిచేయి చూపుతున్న పాలకుల అహంకారాన్ని అణిచివేస్తామని హెచ్చరించారు."



## రేవంత్ రెడ్డి గల్లా పట్టి..

# 42 శాతం రిజర్వేషన్ సాధిస్తా..

- బీసీ కాంట్రాక్టర్ల జోలికొస్తే దాడులకు వెనకాడబోం
- ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి గోరి కట్టేది బీసీ కాంట్రాక్టర్లే
- రెడ్డి, వెలమ కాంట్రాక్టర్లు తీన్మార్ మల్లన్న నుంచి తప్పించుకోలేరు

2

## జీవన్ రెడ్డి నివాసానికి కేటీఆర్..



- ముహూర్తం ఫిక్స్
- నేడు జగిత్యాలకు రానున్న కేటీఆర్
- జీవన్ రెడ్డి ఇంట్లో సమావేశం
- మాజీ కాంగ్రెస్ అగ్రనేతను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించేందుకు వ్యూహాత్మక అడుగులు

— వివరాలు4వ పేజీలో..

## ఎమ్మెల్యే హరీశ్ రావుకి భారీ ఊరట..



- వనపర్తి జిల్లాలో పర్యటనకు హైకోర్టు అనుమతి

— వివరాలు4వ పేజీలో..

## హెలిటూర్ వాయిదా

- సోమశిల వద్ద ఏర్పాట్లు పూర్తి కాకపోవడమే కారణం



— వివరాలు4వ పేజీలో..

గురువారం
09.04.2026
www.prabhatagamanam.com
PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక






## రేవంత్ రెడ్డి గల్లా పట్టి..

# 42శాతం రిజర్వేషన్ సాధిస్తా..

- బీసీ కాంట్రాక్టర్ల జోలికొస్తే దాడులకు వెనకాడబోం
- ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి గోరి కట్టేది బీసీ కాంట్రాక్టర్లే
- రెడ్డి, వెలమ కాంట్రాక్టర్లు తీన్మార్ మల్లన్న నుంచి తప్పించుకోలేరు

**హైదరాబాద్, ప్రభాత గమనం :**

. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొచ్చి "రేవంత్ రెడ్డి గల్లా పట్టి అయినా 42% రిజర్వేషన్ సాధిస్తా.. ఇది మల్లన్న శపథం" అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రకటించారు. గద్దర్ చెప్పినట్లుగా గుద్ది గుంజుకుందామని, ఇక అడుక్కునేది లేదని పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీసీ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని, బీసీ కాంట్రాక్టర్లపై జరుగుతున్న అన్యాయంపై తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ.. బీసీలకు 42% కాంట్రాక్టులు ఇవ్వడం న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ కాంట్రాక్టర్లకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విస్మరించిందని ఆరోపించారు. "బీసీలకు కాంట్రాక్టులు ఇవ్వకుండా ఏ కోర్టు అడ్డుకుంటుంది?" అని ప్రశ్నిస్తూ, చట్టం అడ్డంకి కాదని, ప్రభుత్వం కావాలనే బీసీలను, బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని విమర్శించారు.

"ఇంకా నాలుగు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడో ఏడాది పూర్తవుతోంది, కానీ బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రధాన కాంట్రాక్టులు రెడ్డి,వెలమ వర్గాలకే కేంద్రీకృతమవుతున్నాయని, ముఖ్యంగా రెడ్డి వర్గానికి చెందిన కాంట్రాక్టర్లకే ఎక్కువగా పనులు అప్పగిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, తెలంగాణలోని కాంట్రాక్టులను ఆంధ్ర ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లకు అప్పగించడం అన్యాయమని పేర్కొన్నారు. "ఎక్కడి వాళ్లు వచ్చి ఇక్కడ టెండర్లు వేస్తున్నారు? తెలంగాణ బీసీలకు అవకాశాలు ఇవ్వకపోవడం దుర్మార్గం" అని మండిపడ్డారు. బీసీ కాంట్రాక్టర్లను కావాలనే పక్కన పెట్టి, వారికి పనులు ఇవ్వకుండా, చేసిన పనులకు బిల్లులు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మల్లన్న తీవ్రంగా విమర్శించారు. "ఈ ప్రభుత్వం బీసీ కాంట్రాక్టర్లను గోస పెడుతోంది" అని అన్నారు.

### - ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు..

ఈ ప్రభుత్వానికి గోరి కట్టేది బీసీ కాంట్రాక్టర్లే" అని, ఇన్నేళ్ల పాటు బీసీలను బీసీ కాంట్రాక్టర్లను ఇంద్ర పార్క్ లో ధర్నాలో కూర్చోబెట్టారు... "రేపటి బీసీ ప్రభుత్వంలో రెడ్డి, వెలమ కాంట్రాక్టర్లను ధర్నాలో కూర్చోబెడతాం... "ఇందిరా పార్క్ వేదికగా చెబుతున్నా... ఇక మీకు శంకరగిరి మాన్యాలే" అని తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. "కేసీఆర్‌ను గద్దె దించడానికి నాకు 10 సంవత్సరాలు పట్టింది.. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి 10 నెలలు కూడా పట్టదు" అంటూ వ్యంగ్యంగా అన్నారు. "ఇది పాత తెలంగాణ కాదు... ఇప్పుడు ఎదురు తిరిగి తన్ని తరిమికొట్టే తెలంగాణ" బీసీలంతా ఒక్కటయ్యారు అని స్పష్టం చేశారు. అమరవీరుల ద్వీప నిర్మాణం వంటి కీలక పనులు కూడా ఆంధ్ర కాంట్రాక్టర్లకే అప్పగించారని ఆరోపిస్తూ, స్థానిక బీసీలకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

### బీసీ కాంట్రాక్టర్లకు ధైర్యం..

"ఇక భయపడాల్సిన పని లేదు.. బీసీలకు ధైర్యం వచ్చింది.. ఇక యుద్ధమే" రెడ్లు వెలమలతో మనకు సోపతి వద్దు అని పిలుపునిచ్చారు. "హమారా హిస్సా, హమారా ఇజ్జత్, హమారా హుకూమత్" అనే నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. బీసీ కాంట్రాక్టర్ల పక్షాన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేస్తూ, "మా జోలికొస్తే దాడులకు కూడా వెనకాడం" అని హెచ్చరించారు. "బీసీ కాంట్రాక్టర్లను ఎవరైనా ఇబ్బంది పెడితే అవసరమైతే దాడులకు కూడా దిగుతాం" అని తీవ్రంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులతో పాటు కార్యకర్తలు మరియు బీసీ వర్గాల మేధావులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### "తీన్మార్ మల్లన్న నుంచి తప్పించుకోలేరు

ఇక నుండి అన్యాయం చేసే రెడ్డి, వెలమ కాంట్రాక్టర్ల భరతం పడతాం" అని అన్నారు. బీసీ ప్రజా ప్రతినిధులకు కూడా హెచ్చరిక జారీ చేస్తూ"మీరు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా కూర్చొని మౌనం పాటి ప్రజలు మిమ్మల్ని ప్రశ్నిస్తారు" అని ఇవే మీకు చివరి ఎన్నికలు అవుతాయని పేర్కొన్నారు. మొత్తంగా, బీసీ కాంట్రాక్టర్ల హక్కుల కోసం ఈ పోరాటం చివరి వరకు కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి 42% కాంట్రాక్టుల అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మల్లన్న హెచ్చరించా రు.

---

# యథేచ్ఛగా మట్టి తరలింపు

- మట్టి తరలిస్తున్న జేసీబీ, ఆరు ట్రాక్టర్లు స్వాధీనం
- ఆరుగురిపై కేసు నమోదు

వరంగల్ బ్యూరో, ప్రభాత గమనం ఏప్రిల్ 8 :
వరంగల్ జిల్లా గీసుగొండ మండ్రలంలోని  చంద్రయ్యపల్లి గ్రామ శివారులో అక్రమంగా మట్టిని ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుపుతున్న ఒక జేసీబీతో పాటు ఆరు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం చంద్రయ్యపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి నుండి కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా జేసీబీ సహాయంతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీనిపై తక్షణమే స్పందించిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తవ్వకాలను అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి, నిందితులపై కేసులు నమోదు చేశారు. నిందితుల వివరాలు: ఈ కేసులో మొత్తం ఏడుగురు గండికోట సతీష్ (మనుగొండ) గాదుదుల రాజకుమార్ (మనుగొండ) గాదుదుల శ్రావన్ కుమార్ (మహేశ్వరం, నర్సంపేట) కుప్పాల శ్రీనివాస్ (చంద్రయ్యపల్లి) కుప్పాల అజయ్ (చంద్రయ్యపల్లి) తోట పర్శరాములు (మనుగొండ) గాదుదుల బాలారాజు (మనుగొండ)పై కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా మట్టి, ఇసుక తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ హెచ్చరించారు.



# చదువు లేకపోతే మూఢత్వమే

- జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్




కేసముద్రం ఏప్రిల్ 8(ప్రభాత గమనం):
కేసముద్రం మండలం కొత్తూరు గ్రామంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు..చదువు లేకపోవడం వల్ల వ్యక్తి మూఢత్వానికి లోనవుతాడని, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాల్లో మంత్రాలు, మూఢనమ్మకాల ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. అనుమానం ఒక పెనుభూతంలా మారుతుందని, మూఢనమ్మకాలను నమ్మకుండా శాస్త్రాన్ని మాత్రమే నమ్మాలని ఆయన పిలుపునిచ్చారు. మూఢనమ్మకాల వల్ల సమాజం అభివృద్ధికి దూరమవుతుందని, ధైర్యమే మనిషికి గొప్ప ఆస్తి అని గ్రామ సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. జి. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ్, వైస్ ప్రిన్సిపాల్ మైసయ్య, ప్రవీణ్, యాదగిరి, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలు
# నాలుగు గంటలు పనిచేయాలి

- కూలీలకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు
- కార్యదర్శి వేల్పుల స్పందన
- పెద్దకొర్పోల్ లో ఉపాధి పనులు ప్రారంభం

నెక్కొండ ఏప్రిల్ 8(ప్రభాత గమనం):
మండల పరిధిలోని పెద్దకొర్పోల్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి వేల్పుల స్పందన, ఉపసర్పంచ్ బండారి మమత – రాజమహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించి కూలీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వేల్పుల స్పందన మాట్లాడుతూ.. కూలీలు నిబంధనల ప్రకారం కనీసం నాలుగు గంటల పాటు పని చేయాలని, అంతకంటే తక్కువ సమయం పనిచేస్తే ఆన్‌లైన్ సైటులో హాజరు నమోదు కాదని స్పష్టం చేశారు. హాజరు పడకపోతే వేతనాలు పొందే అవకాశం ఉండదని, కూలీలందరూ సమయపాలన పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పని ప్రదేశం లో కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఎవరూ ఆందోళన చెందకుండా పనులు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమత, వార్డ్ సభ్యులు గంట అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప పనుల కొలతలను పరిశీలించారు.

# అమీన్ పేటలో గడ్డివాము దగ్ధం..

- న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

నెక్కొండ ఏప్రిల్ 8(ప్రభాత గమనం):
మండల పరిధిలోని అమీన్‌పేట్ గ్రామంలో గడ్డివాము దగ్ధమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చిలుపూరి వెంకన్నకు అమీనాబాద్ శివారు సర్వే నంబరు 2473లో 18 గుంటల భూమి ఉంది. ఇందులో 16 గుంటలను చిలుపూరి ప్రమీల గతంలోనే ప్రభుత్వ పాఠశాల కోసం కేటాయించారు. మిగిలిన భూమిపై కొందరు వ్యక్తులు తమ రోడ్డు స్థలమంటూ వివాదానికి దిగడమే కాకుండా, అక్రమంగా ప్రవేశించి గడ్డివామును తగులబెట్టారని బాధితులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ పంచాయతీరాజ్ మాజీ ట్రైబ్యునల్ సభ్యులు గటిక అజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేక పాత కక్షలతో ఎవరైనా కావాలనే నిప్పు పెట్టారా అన్న కోణంలో పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలుపూరి దయాకర్, సి.హెచ్. అభి, తిప్పని సుభాష్ తదితరులు పాల్గొన్నారు.





# ఏసీబీ వలలో ఇంచార్జ్ ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్

గూడూరు ఏప్రిల్ 8(ప్రభాత గమనం):
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురంలోని ప్రభుత్వ పాఠశాల నుండి పదవీ విరమణ పొందబోతున్న ఉపాధ్యాయుడి నుండి రూ.15 వేల లంచం తీసుకుంటూ ఇంచార్జీ ఎంఈఓ రవికుమార్, అసిస్టెంట్ గా పని చేస్తున్న అయోధ్యపురం హైస్కూల్ అసిస్టెంట్ చంద్రమౌళి ఏసీబీకి పట్టుబడ్డారు. ఇద్దరిని బుధవారం అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు.



## విద్యుత్ శాఖ అధికారులకు
# అవగాహన సదస్సు

వరంగల్ బ్యూరో, ప్రభాత గమనం ఏప్రిల్ 8 :
ఈ వంచనగిరి క్రాస్ సమీపంలోని పిడిఆర్ గార్డెన్స్‌లో డివిజన్ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వరంగల్ రూరల్ డివిజన్ డీఈ దానయ్య ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఈ గౌతం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు సూచనలు చేశారు. వరంగల్ ఎస్ ఈ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో నాణ్యత, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి నిర్వహణ విధానాలు, సురక్షా చర్యలు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ, లైన్ మెయింటెనెన్స్ పనుల్లో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిఈ మల్లికార్జున్, ఏడీఈ రవి నాయక్, సబ్ డివిజన్ ఏఈలు, లైన్‌మెన్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు క్రీడా సామాగ్రి అందజేత

డోర్నకల్ ఏప్రిల్ 8(ప్రభాత గమనం):
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలతో డోర్నకల్ సీఐ చంద్రమౌళి సారథ్యంలో 13వ వార్డు కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ ఆధ్వర్యంలో 13వ వార్డు యువతకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, మహిళలకు ఆట వస్తువులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈ వేసవి సెలవుల్లో యువకులు ఈత సరదా కోసం మున్నేరు వైపు, బావులు, చెరువుల వైపు వెళ్లొద్దని సూచించారు. యువత సన్మార్గంలో నడవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి, గుడుంబా తాగుడుకు బానిసలు కావద్దని తల్లిదండ్రుల గౌరవం నిలబెట్టేలా ఆదర్శవంతంగా జీవించాలని పిలుపునిచ్చారు. 13వ వార్డుని హెల్మెట్ జోన్ గా ప్రకటించామని, కచ్చితంగా ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని స్పష్టం చేశారు. వార్డులో గంజాయి గుడంబా అమ్మకాలు జరిపినా, ఎవరైనా సేవించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, బుధవారం డోర్నకల్ మీదుగా రవాణా జరుగుతున్న 30 లక్షల పైచిలుకు 26 కేజీల గంజాయిని తరలిస్తున్న ముఠాను పట్టుకున్న సీఐని డోర్నకల్ 13వ వార్డు కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ గడ్డం ఉమా, కానిస్టేబుల్ కృష్ణ, రాందాస్, నస్రీన, పాష కాంగ్రెస్ నాయకులు ఏరువా పవన్ కుమార్ ఏపూరి కృష్ణ, మల్లి బాబు, 13వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గురువారం
09.04.2026
www.prabhatagamanam.com

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# జీవన్ రెడ్డి నివాసానికి కేటీఆర్..

- ముహూర్తం ఫిక్స్
- నేడు జగిత్యాలకు రానున్న కేటీఆర్
- జీవన్ రెడ్డి ఇంట్లో సమావేశం
- మాజీ కాంగ్రెస్ అగ్రనేతను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించేందుకు వ్యూహాత్మక అడుగులు







ప్రభాతగమనం, జగిత్యాల : ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించేందుకు ఆ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించేందుకు గురువారం మధ్యాహ్నం జగిత్యాలకు కేటీఆర్ చేరుకోనున్నారు. గురువారం మధ్యాహ్నం 2.00 గంటలకు జీవన్ రెడ్డి నివాసానికి కేటీఆర్ వెళ్తారు. ఈ సందర్భంగా ఆయనతో కేటీఆర్ సమావేశం అవుతారు. బీఆర్ఎస్ పార్టీలోకి జీవన్ రెడ్డిని కేటీఆర్ ఆహ్వానిస్తారు. కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తోపాటు పార్టీకి చెందిన పలువురు నేతలు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. సీనియర్ నాయకుడినైన తనను అధికార కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేస్తుందని జీవన్ రెడ్డి పలుమార్లు ఆరోపించారు. అంతేకాకుండా.. జగిత్యాలలో తనపై గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నారు. ఈ సమయంలో జీవన్ రెడ్డిని సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు పక్కన పెట్టారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సంజయ్ వర్గానికి చెందిన అభ్యర్థికి చైర్మన్ పదవి కట్టబెట్టారు. జీవన్ రెడ్డి వర్గానికి చెందిన నేతకు మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కేటాయించారు. అలాగే పార్టీలో సీనియర్ అయిన తనకు పీసీసీ పదవి కూడా కేటాయించకపోవడం పట్ల జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అందుకే ఆయన ఆ పార్టీని వీడారు. అయితే జగిత్యాల ప్రాంతంలో జీవన్ రెడ్డి బలమైన నేతగా కొనసాగుతున్నారు. ఆయన్ని పార్టీలోకి తీసుకోవడం ద్వారా జిల్లాలో మళ్లీ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని బీఆర్ఎస్ పార్టీ నేతలు భావిస్తున్నారు.

# ఎమ్మెల్యే హరీశ్ రావుకి భారీ ఊరట..

- వనపర్తి జిల్లాలో పర్యటనకు హైకోర్టు అనుమతి



ప్రభాతగమనం, హైదరాబాద్: సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. హరీశ్ రావుకు వనపర్తి జిల్లాలో పర్యటించేందుకు అనుమతినిస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హరీశ్ రావు పర్యటనకు అనుమతి లేదన్న జిల్లా ఎస్పీ ఆదేశాలను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. గొల్లపల్లి రిజర్వాయర్‌ను వ్యతిరేకిస్తూ స్థానిక రైతులు ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, వారికి మద్దతుగా మాజీ మంత్రి అక్కడి పర్యటించి భారీ బహిరంగ సభ పెట్టాలని నిర్ణయించారు. ఈ సభకు తొలుత జిల్లా ఎస్పీ అనుమతులు ఇచ్చారు. అనంతరం అకస్మాతుగా అనుమతులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై ఆగ్రహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తొలుత అనుమతులు ఇచ్చి ఆపై నిరాకరించారంటూ పిటిషన్ వేశారు. సభకు అనుమతులు ఇప్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై నేడు ధర్మాసనం విచారణ చేపట్టగా.. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే హరీశ్ రావుకి అనుమతి నిరాకరించినట్లు పోలీసుల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ముందస్తు అనుమతి తీసుకున్నా చివరి నిమిషంలో నిరాకరించారని హరీశ్ రావు తరపు న్యాయవాది తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం సభకు పర్మిషన్ ఇస్తూ ఆదేశాలిచ్చింది.



# మల్లన్న సన్నిధిలో మంత్రి కొండా సురేఖ

- మంత్రికి జ్ఞాపికను అందజేసిన ఈవో, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు

ప్రభాతగమనం, శ్రీశైలం : శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను తెలంగాణ రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సభ్యులతో దర్శించుకు న్నారు. బుధవారం ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న వీరికి వేదపండితులతో తిలకధారణ చేయించి ఈవో శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టిబొట్ల భరద్వాజ శర్మ పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకు మార్చనలు చేసుకున్న మంత్రి ప్రాకారంలోని పరివార దేవతాలయాలను కూడా దర్శించు కున్నారు. అనంతరం ప్రాకార మండపంలో వేదాశీర్వచనాలు వల్లించిన వేదపండితులు తీర్థప్రసాదాలు ఇవ్వగా లడ్డూప్రసాదాలు, పరిమళ విభూది, శేషవస్త్రాలు, జ్ఞాపికను ఈవో అందజేశారు.



# హెలిటూర్ వాయిదా

- సోమశిల వద్ద ఏర్పాట్లు పూర్తి కాకపోవడమే కారణం

ప్రభాతగమనం, నాగర్‌కర్నూల్ : హైదరాబాద్ నుంచి సోమశిల మీదుగా శ్రీశై లం వరకు రాష్ట్ర పర్యాటక శాఖ ఏర్పాటు చేసి న హెలి టూరిజం వాయిదా పడింది. గురు వారం నుంచి హెలి టూరిజం అమల్లోకి రావాల్సి ఉండగా వివిధ కారణాలతో రద్దైంది. ఈ పర్యటన కోసం నాగర్‌కర్నూలు జిల్లా సోమశి లలో ఏర్పాటు చేసే హెలిప్యాడ్ స్థలం విషయంలో చోటుచేసుకున్న వివాదాల కారణంగా పనులు ఆలస్యమైన క్రమంలో హెలికాప్టర్ ల్యాండ్ కావడానికి అనుకూలమైన పరిస్థితి లేకపోవడం వల్ల పర్యటన తాత్కాలికంగా వాయిదా పడిందని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. హెలిటూరిజంలో భాగంగా ఒక్కొక్కరికి రూ. లక్ష 10 వేల ప్యాకే జీని నిర్ణయించిన పర్యాటక శాఖ ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆరుగురు ప్రయాణించే సామర్థ్యం ఉన్న హెలికాప్టర్‌లో ఉదయం 5:30 గంటలకు బేగంపేట నుంచి బయల్దేరి నేరుగా సోమశిలకు చేరుకునే విధంగా ప్రణాళికను రూపొందించారు. సోమశిలలో సోమేశ్వరాలయాన్ని సందర్శించి కృష్ణానదిలో పుణ్య స్నానాలు చేసిన తర్వాత మధ్యాహ్న భోజనం ముగించుకొని తిరిగి 12:30 గంటలకు హెలి కాప్టర్ సోమశిల నుంచి బయల్దేరి కృష్ణానది మీదుగా చీమలతిప్ప, జిల్దార్‌తిప్ప, ఆకాశగంగ, నీలిగంగ, ఆక్టోపస్ మీదుగా మధ్యాహ్నం 2గంటల వరకు శ్రీశైలం చేరుకునే విధంగా ప్రోగ్రామ్‌ను డిజైన్ చేశారు. అక్కడ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న తర్వాత తిరిగి సాయంత్రం 6:30 గంటల వరకు హైదరాబాద్‌కు చేరుకునే విధంగా హెలిటూరిజం వ్యవస్థను ఏర్పాటు చేశారు. అయితే క్షేత్రస్థాయిలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నాలుగురోజుల వ్యవధిలో హెలి టూరిజం ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది.

# పీఆర్సీ ప్రకటించకుంటే ఉద్యమం

- పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ రెడ్డి

ప్రభాతగమనం, జడ్చర్ల, ఏప్రిల్ 8 : ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్‌లకు రావాలసిన పీఆర్సీని జూన్ 2వ తేదీలోగా ప్రకటించాలని, లేదంటే ఉద్య మ కార్యాచరణ రూపొందిస్తామని పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్ష నర్ల జేఏసీ సమావేశంలో ప్రధానమైన నాలుగు డిమాండ్లపై తీర్మా నిస్తామన్నారు. రాష్ట్రంలో గడిచిన మూడేళ్లలో 25 మంది ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారని, ఒక్క రూపాయి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తీసు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, కాంట్రాక్టలు అన్ని కలిపి ప్రతీ నెల రూ.700 కోట్లు విడుదల చేస్తున్నారని, వీరితో సంబంధం లేకుండా ఉద్యోగ విరమణ పొందిన వారికి అందే బెనిఫిట్స్ కోసం రూ.500కోట్లు అదనంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధా నమైన నాలుగు డిమాండ్‌లపై ఈ నెల17న రాష్ట్రంలోని అన్ని మండల, జిల్లా కేంద్రాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్ట నున్నట్లు తెలిపారు. మే 5న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలోని ధర్నాచౌక్, కలెక్టరేట్‌ల వద్ద సామూహిక నిరాహరదీక్ష చేపట్టనున్నట్లు వెల్లడించారు. 14న హైదరాబాద్‌లో జేఏసీ సమావేశం నిర్వహించి, తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374